## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తోలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 48 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


# ఒక్క వర్గం మామిడి చెట్టు కింద మరో వర్గం చింత చెట్టు కింద...

## రామగుండం కార్పొరేషన్‌లో

## 14 కోట్ల యుజిడి టెండర్లపై

# బహిరంగ ఆరోపణలు




- ఎమ్మెల్యే పరిధిలో షాడో గ్రూప్ ప్రవర్తన.. అధికార పార్టీకి తలనొప్పి
- టెండర్లలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే దర్యాప్తు చేయాలి



గోదావరిఖని (ఆకాంక్ష) : ఉద్యమాలకు పురిటిగడ్డగా. రాజకీయాలకు పెట్టింది పేరుగా నిలిచే ఆ నియోజకవర్గంలో ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చకు దారి తీస్తున్నాయి. కొంత మంది షాడో నాయకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.

2 లో

## నగరంలో కురుస్తున్న

# వర్షాలతో అప్రమత్తం

- వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్




హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసు కుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు

2 లో

## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు

# కనీస జ్ఞానం లేదు

### మాజీ మంత్రిహరీశ్‌రావు



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

2 లో

## నిరుద్యోగులే

# కాంగ్రెస్ పని పడతారని

### - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ పార్టీని నిరుద్యోగులే పని పడ్డరు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ

2 లో

# రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

### - మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ లోకొందరు నాయ కుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానికసమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ రెడ్డికి చురకలంటించారు.

2 లో

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

### - అభివృద్ధే నా లక్ష్యం - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : ఎమ్మెల్యే గా గెలిపిస్తే... అభి వృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజక వర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలి పారు.

2 లో

## ఇందిరా మహిళా శక్తి ద్వారా

# పేదరిక నిర్మూలన

- రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం
- మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క




హైదరాబాద్,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరి కాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతంఅవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు

2 లో

## అరచేతిలో వైకుంఠం చూపించి

## ఇప్పుడు చుక్కలు

# చూపిస్తున్నారు

- మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు
- అభివృద్ధి అంటే బీఆర్ఎస్ : మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గా నికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు.

2 లో

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐషశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్‌ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.



# అరచేతిలో వైకుంఠం చూపించి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్లు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్‌ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిందని పార్టీ నుంచి వెళ్లగొట్టారు.

# పెద్దపల్లి జిల్లాలో వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణ వేగం

పెద్దపల్లి బ్యూరో (ఆకాంక్ష) : రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన న్యాయవాద దంపతులు వామన్ రావు – నాగమణి హత్య కేసు విచారణలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) అధికారులు వేగం పెంచారు. రెండు రోజులుగా జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో దర్యాప్తు జరిపిన అధికారులు, శుక్రవారం పెద్దపల్లి జిల్లా కోర్టుకు హాజరయ్యారు. హత్య కేసుకు సంబంధించి పలు ముఖ్యమైన విషయాలను స్థానిక అధికారులనుంచి అడిగి తెలుసుకున్నారు.వామన్ రావు తండ్రి కిషన్ రావు ఫిర్యాదు ఆధారంగా ఈ హత్య కేసు విచారణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా గురువారం సిబిఐ అధికారులు తొలిసారిగా జిల్లాకు వచ్చి వామన్ రావు స్వగ్రామం గుంజపడుగులో బాధిత కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం మంథని కోర్టు పరిధిలో పరిశీలన జరిపి, దారుణం చోటుచేసుకున్న కల్వచర్ల వద్ద హత్య స్థలాన్ని కూడా పరిశీలించారు.రెండో రోజు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కోర్టులో విచారణ కొనసాగించిన సిబిఐ అధికారులు, హత్యకేసుకు సంబంధించి పలు పత్రాలు, ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్‌తో పాటు స్థానిక పోలీసులు, న్యాయవాదులు కూడా విచారణలో పాల్గొన్నారు.వామన్ రావు – నాగమణి దంపతుల హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచలనానికి కారణమై, న్యాయవర్గాలు, ప్రజాసంఘాలు దీన్ని గంభీరంగా పరిగణించిన విషయం తెలిసిందే. సిబిఐ వేగం పెంచడంతో కేసు విచారణకు కొత్త మలుపు తిరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# నిరుద్యోగులే కాంగ్రెస్ పద్దురు

మొదటి పేజీ తరువాయి

నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్‌ఎస్పీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజక వర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవా దుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్‌ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

మొదటి పేజీ తరువాయి

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకు నేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలో భాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు.

# రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

# రామగుండం కార్పొరేషన్‌లో 14 కోట్ల యుజిడీ టెండర్లపై బహిరంగ ఆరోపణలు

రామగుండం పురపాలక సంస్థలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, స్టాంప్ డ్యూటీ నిధుల కింద సుమారు రూ.14 కోట్ల విలువైన పనుల కాంట్రాక్టులలో అవకతవకలకు గురైయ్యాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏడు ప్యాకేజీల టెండర్లలో అధికార పార్టీకి చెందిన కొంత మంది షాడో నాయకులు, కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై సిండికేట్ తరహాలో లాభాలు దోచుకున్నట్లు ప్రతిపక్షాలు బహిరంగంగానే ఆరోపిస్తున్నాయి.

ఈ పరిణామం నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనంగా మారి ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది.అయితే ప్రతి వర్క్‌పై 12 శాతం కమిషన్ కుదుర్చుకున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఒప్పందాల కారణంగా దాదాపు రూ.1.40 కోట్ల రూపాయలు చేతులు మార్చుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హత లేని కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిబంధనలకు విరుద్ధంగా పనులు అప్పగించడం, అత్యల్ప శాతం తగ్గింపుతో పనులను కేటాయించడం ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వ్యవహారమని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. ఇందులో భాగంగా యుజిడీ పనుల్లో ఆర్‌సిసి పైపులు వాడాలని నిబంధన ఉన్నా, వాటి స్థానంలో మట్టి పైపులు వాడేలా కాంట్రాక్టర్లకు అనుకూలంగా టెండర్లు మలచారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పనుల నాణ్యత తగ్గిపోగా, భవిష్యత్తులో నగర ప్రజలకు ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే పరిధిలో షాడో గ్రూప్ ప్రవర్తన...**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆలోచన ఈ విధానం కాదు, కానీ ఆయన వెంట నీడలా తిరుగుతున్న కొంత మంది అనుచర వర్గమే ఈ వ్యవహారాలకు కారణమని రాజకీయంగా చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యే నెలలో కేవలం కొద్దిరోజులు మాత్రమే నియోజకవర్గంలో ఉంటూ, మిగతా సమయం హైదరాబాద్‌లో గడపడం వీరికి వరంలా మారిందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతుంది.దీంతో ఈ షాడో గ్రూప్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికార పార్టీకి తలనొప్పి...**

ప్రజల్లో అవినీతి చర్చ మొదలయ్యాక అధికార పార్టీకి ఇది పెద్ద తలనొప్పిగా మారింది. "రాజు ఆలోచన విధానం అవినీతి రహిత పాలన. అయితే ఆయన పేరు చెప్పుకొని తిరిగే అనుచరులు ఇటువంటి పనులు చేస్తే ప్రజల్లో అపనమ్మకం పెరుగుతుందని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు.ఇక కాంగ్రెస్‌లోనూ వర్గపోరు హాస్యాస్పదంగా మారింది. "ఒక వర్గం మామిడి చెట్టు కింద, మరో వర్గం చింత చెట్టు కింద" అన్నట్టు అంతర్గత విభేదాలు సాగుతుండడం ప్రజల్లో వ్యంగ్యానికి గురవుతున్నాయి. అవినీతి ఆరోపణలతోపాటు ఈ విభేదాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా నిలిచాయి.ఈ వ్యవహారంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్లు, సీనియర్ కాంట్రాక్టర్లు కొంత మంది తమ సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"మేము నిబంధనల ప్రకారమే బిడ్‌లు వేసినా, షాడో గ్రూప్ ఒత్తిడితో మనం వెనకబడ్డాం" అని బాధపడుతున్నారని సమాచారం.. తక్కువ శాతం తగ్గింపు చూపించిన అనర్హులకే పనులు అప్పగించడం పట్ల వారు విసిగిపోయి విమర్శలు గుప్పిస్తున్నారు.దీనిపై ప్రతిపక్షాలు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నాయి. "ఈ టెండర్లలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే దర్యాప్తు చేయాలని సిడిఎమ్‌ఎస్, విజిలెన్స్ అధికారులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్లు, అధికారులు, అనుచరులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు.

**ఐఏఎస్ ఇంచార్జ్ ఉన్నా పర్యవేక్షణ లోపం...?**

కార్పొరేషన్ ఇంచార్జ్‌గా ఐఏఎస్ అధికారి ఉన్నా ఇంత పెద్ద అవకతవకలు జరిగయని ఆరోపణలు రావడం, వాటిపై ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హమని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల నిధులు అవినీతికి బలైపోతుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని వారు నిలదీస్తున్నారు. రామగుండం కార్పొరేషన్‌లో యుజిడీ పనుల టెండర్లపై అవినీతి, కుమ్మక్కు ఆరోపణలు నియోజకవర్గం రాజకీయాల్లో పెద్ద దుమారానికి దారితీశాయి. 14 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వానికి ఆదాయం రాకుండా వ్యక్తుల లాభాలకు మారిపోయాయని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం, ముఖ్యంగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించకపోతే ఇది అధికార పార్టీకి తీవ్రమైన మైనస్ పాయింట్‌గా మారడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తోంది

### - ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ఎన్నికల సంఘానిదని
### - మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్




గోదావరిఖని(ఆకాంక్ష) : కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈ నెల 23న అంతర్గాం మండలం పెద్దంపేటలో నిర్వహించబోయే సదస్సును విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో శుక్రవారం జరిగిన జిల్లా ముఖ్య సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ప్రస్తుతం అది పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా %హా×=% విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తోందని, దీనిని ప్రశ్నించే గొంతులను అణగదొక్కే ప్రయత్నంలో అక్రమ కేసులు నమోదు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివాసీలు, గిరిజనులపై "ఆపరేషన్ కగార్" పేరుతో దాడులు, చిత్రహింసలు, ఎన్కౌంటర్లు జరుగుతున్నాయంటూ మండిపడ్డారు. ట్రంప్ బెదిరింపులకు తలొగ్గుతూ మోడీ ప్రభుత్వం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. ఈ సదస్సుకు %జూ× మీ% మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమ, నంది రామయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, ఈసంపల్లి రాజేందర్, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, బుశిపాక దేవయ్య, కలవల రాయమల్లు, పెండ్యాల ఓదెలు తదితరులు సమావేశంలో పాల్గొని సదస్సు ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెల 23న జరగనున్న సదస్సును అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల అటవీ ప్రాంతంలో అమానవీయ ఘటన

### - గిరిజన మహిళ మృతదేహాన్ని మధ్యలో వదిలేసి వెళ్లిన 108 అంబులెన్స్ సిబ్బంది

నాగర్‌కర్నూల్(ఆకాంక్ష) : నల్లమల్ల అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఒక అమానవీయ ఘటన స్థానికులను కలచివేసింది. లింగాల మండలం ఈర్లపెంట గ్రామానికి చెందిన గిరిజన మహిళ మండ్లి గురువమ్మ (29) మృతదేహాన్ని తరలించే క్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటన పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. వివరాల ప్రకారం, గత పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న గురువమ్మను బంధువులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే చికిత్స ఫలించకపోవడంతో ఆమె గురువారం రాత్రి మరణించింది. అనంతరం శవాన్ని స్వగ్రామానికి తరలించేందుకు బంధువులు 108 అంబులెన్స్ సిబ్బందిని సంప్రదించారు. శవాన్ని గ్రామానికి తీసుకెళ్తామని చెప్పి వాహనంలో ఎక్కించిన సిబ్బంది, లింగాల మండల పరిధిలోని పరహాబాద్ చౌరస్తా వద్ద వాహనాన్ని ఆపి మృతదేహాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. తీరా బంధువులు అధికారులకు ఫిర్యాదు చేయగా, ఇప్పటివరకు స్పందన లేకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మృతదేహాన్ని గౌరవంగా స్వగ్రామానికి తరలించే బాధ్యత కూడా నిర్వర్తించని అంబులెన్స్ సిబ్బంది వ్యవహారం మానవత్వానికి మచ్చ" అంటూ వారు మండిపడుతున్నారు. బాధిత కుటుంబ సభ్యులు విలపిస్తూ, కనీసం మరణానంతరం కూడా గిరిజనుల గౌరవాన్ని కాపాడలేక పోయారన్న వేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చేసి కఠినంగా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం గమనార్హం. నల్లమల్లలో చోటుచేసుకున్న ఈ సంఘటన గిరిజన సమాజాన్ని తీవ్ర కలవరానికి గురి చేస్తోంది. గిరిజన మహిళ మరణానంతరం కూడా ఇలాంటి అవమానం ఎదురవ్వడం దారుణమని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# సూర్యాపేట జిల్లా ప్రభుత్వాసుపత్రి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం







సూర్యాపేట(ఆకాంక్ష) : సూర్యాపేట జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మధుసూదన్ ఆత్మహత్యాయత్నం చేయడం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. గత ఐదు నెలలుగా జీతాలు అందక, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే, ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ గారు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో ఒకరు. అయితే ప్రభుత్వం, సంబంధిత కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో గత ఐదు నెలలుగా జీతాలు నిలిచిపోవడం వల్ల ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, అప్పులు తదితర భారం మోయలేక తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో మధుసూదన్ శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి దిగారు. సహచర ఉద్యోగులు గమనించి వెంటనే కాపాడగా, ఆయనను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఘటనపై ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "జీతాలు లేకపోతే ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎలా బ్రతుకుతారు? ఐదు నెలలుగా జీతం ఇవ్వకుండా పట్టించుకోకపోవడం ఘోర నిర్లక్ష్యం" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కూడా ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబడుతున్నారు. "ఒక కుటుంబం ఐదు నెలలు ఆదాయం లేకుండాఎలాగడుపుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? ప్రభుత్వ అసమర్థత కారణంగానే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయి. ఇలాంటివి పునరావృతం కాకుండా తక్షణమే బకాయి జీతాలను విడుదల చేయాలి" అని వారు డిమాండ్ చేశారు. రాజకీయ వర్గాల్లో కూడాఈఘటనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ప్రధాన మంత్రి చెప్పే 'డిజిటల్ ఇండియా', ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానాలు వేరే, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దుస్థితి వేరే. కేవలం జీతాల కోసం ప్రాణాలుఅర్పించుకునే స్థితికి చేరుకోవడం ప్రభుత్వ పరాజయమే" అంటూ విమర్శకులు మండిపడుతున్నారు. ఇక ఆసుపత్రి సిబ్బంది ఏకగ్రీవంగా నిర్ణయించుకుని, బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని,లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మధుసూదన్ ప్రాణాపాయం నుంచి బయటపడినప్పటికీ, ఈ ఘటన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దుస్థితిని మరల వెలుగులోకి తెచ్చింది. ప్రభుత్వం ఇలాంటి సంఘటనలపై కనీసం ఇప్పుడు మేల్కొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది చూడాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్బంధ పాలన

### - సింగరేణి లాభాల వాటా అడిగితే ఆరెస్టులా ప్రశ్న.... మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్...



గోదావరిఖని (ఆకాంక్ష) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో నిర్బంధ పాలన సాగిస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. సింగరేణి కార్మికుల లాభాల వాటా భోనస్ చెల్లింపులపై సిఅండ్ఎండి కి వినతి పత్రం ఇవ్వాలని పిలుపునిచ్చిన టీబీజీకేఎస్ నాయకులు మాదాసి రామ్మూర్తి, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, ఆయిల్ శ్రీనివాసులను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ... సింగరేణి లాభాల వాటా కోసం కార్మికులు అడగడమే నేరమా? ప్రజాస్వామ్యంలో వినతి పత్రం ఇవ్వడం హక్కు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని అణచివేతగా మలుస్తోంది" అని మండిపడ్డారు. అతను మరింతగా మాట్లాడుతూ, 143 కోట్ల సింగరేణి నిధులను రెవంత్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ కార్మికుల లాభాల వాటా భోనస్ ప్రకటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సిరిసిల్ల జిల్లా కోసం సింగరేణి నిధులు కేటాయించినప్పుడు విపక్ష నాయకులు గగ్గోలు పెట్టారని, ఇప్పుడు డిఎంఎఫ్ టీ నిధులను తెలంగాణ వ్యాప్తంగా కేటాయించినా ఈ నాయకులు మౌనం వహించడం అనుమానాస్పదమని అన్నారు. కాంగ్రెస్%-%బీజేపీ కలసి సింగరేణిని ప్రైవేటీకరణ దిశగా నెడుతున్నారని ఆరోపిస్తూ, "ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడడం కాంగ్రెస్ ప్రభుత్వ పద్ధతి. కార్మికులపై ఇలాంటి దాడులు చేయడం నిరసనీయమైనది" అని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పదేళ్ల పాటు సింగరేణి కార్మికులకు సకాలంలో లాభాల వాటా భోనస్ లు చెల్లింపులు జరిగాయని గుర్తుచేస్తూ, రెవంత్ రెడ్డి పాలనలో మాత్రం కార్మికులు కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో మూడేళ్లకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండబోతుందని, రాబోయేది కేసీఆర్ గారి పాలనేనని ధీమా వ్యక్తం చేశారు. చివరిగా సింగరేణి నిధులను దుర్వినియోగం చేసినా, లాభాల వాటా చెల్లింపుల్లో ఆలస్యం చేసినా సంబంధిత అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె.వి.రాజు, నారాయణదాసు, మారుతి, సట్టు శ్రీనివాస్, కొడి రామకృష్ణ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణ కోసం తొలి సిఎం కేసీఆర్ కృషి మరువలేనిది

### - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని(ఆకాంక్ష): ఆకుపచ్చ తెలంగాణ సాధనలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కృషి అపారమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనం విస్తరించేందుకు కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం వల్లే తెలంగాణ కొత్త శోభను సంతరించుకుందని ఆయన అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా శుక్రవారంగోదావరిఖని పట్టణం జవహార్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో జమ్మి చెట్టును నాటి మాట్లాడిన ఆయన, "కేసీఆర్ ఆలోచనలే స్ఫూర్తిగా తీసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌రావు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ప్రతి దేవాలయంలో జమ్మి చెట్టు నాటడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే గొప్పలక్ష్యాన్ని సాధిస్తున్నారు" అని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రామగుండం నియోజకవర్గంలో లక్షలాది మొక్కలు నాటించామని గుర్తుచేసుకున్న చందర్, కలుష్యానికి నిలయంగా ఉన్న ఈ ప్రాంతం పచ్చదనంతో మెరిసేలా చేయడం తమ ప్రయత్నమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో విశేష పాత్ర పోషిస్తున్న సంతోష్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జె.వి.రాజు, నారాయణదాసు, మారుతి, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, అనిల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్టు



మంథని(ఆకాంక్ష) : అంగన్వాడి సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం జరగనున్న ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, మంథనిలో ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ "ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి. అంగన్వాడి కార్మికుల సమస్యలతో పాటు పలు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని, సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అరెస్టైన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా నాయకుడు మంథని లింగయ్య, డివైఎఫ్ఐ నాయకుడు గొర్రెంకల సురేష్ ఉన్నారు. ప్రజాసంఘాల నాయకుల అరెస్టుపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.

# ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి

**- విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలి**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**- ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**
**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**







పెద్దపల్లి, బ్యూరో (ఆకాంక్ష) : పెద్దపెల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐ డిసి ఈ ఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన ఏపీ మంత్రివర్గ భేటీ...13 అంశాలకు ఆమోదం



అమరావతి,(ఆకాంక్ష న్యూస్): అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్లో మంత్రివర్గ సమావేశం ముగిసింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న దాదాపు 13 బిల్లుల అంశాలకు ఆమోదం లభించింది. నాలా ఫీజు రద్దుకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లోని వివిధ చట్టాలను సవరిస్తూ క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీని తాడిగడప మున్సిపాలిటీగా సవరణకు ఆమోదం తెలిపారు. ఓటర్ల జాబితా తయారీకి మరో మూడు తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం లభించింది. రాజధాని అమరావతి పరిధిలో గతంలో 343 ఎకరాలకు సంబంధించి ఇచ్చిన భూ సేకరణ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల లబ్ధి అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా అందించాలి

**- బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి**
**- మాతా శిశు సంరక్షణ - పోషణ్ అభియాన్ అమలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పక్కాగా జరగాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురము, (ఆకాంక్ష న్యూస్): సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పేద ప్రజలకు అందా ల్సిన లబ్ధి అర్హులైన వారికి తప్ప కుండా అందాలని, బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా విద్యా శాఖ చర్యలు తీసుకోవా లని, మాల్ న్యూట్రిషన్, పోషకాహార లోపం లేకుండా ఉండేలా మాతా శిశు సంరక్షణ ఉండేలా పోషన్ అభియాన్ నిర్దేశిత లక్ష్యాలు అమలు అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ మరియు విద్యా శాఖలతో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి భవనానికి స్థలం, ఎక్స్ సర్వీస్ మన్ లకు సంబంధించి పెండింగ్ పోస్టింగ్ అంశాలపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు సమన్వయంతో పని చేసి అంగన్వాడీ కేంద్రాలను దగ్గరలోని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నవి మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను తెలపాలని సూచించారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉంటే పనిచేసేలా సంబంధిత ఏజెన్సీకి తెలిపి చర్యలు సత్వరమే తీసుకోవాలని, పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. పీఎం శ్రీ సంబంధించి 44 పాఠశాలలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ సత్వరమే తయారు కావాలన్నారు. ఆ మేరకు పనులు చేపట్టాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో, కేజిబివి లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. అవసరం మేరకు పంచాయతీ నుండి పారిశుధ్యానికి సంబంధించి సపోర్ట్ చేస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామ స్థాయి వరకు సేవలు పక్కాగా అందాలని, పోషన్ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసే వివరాలు వాస్తవికంగా ఉండాలని, పోషకాహార లోపంతో ఉన్న మాల్ న్యూట్రిషన్ పిల్లలు, బరువు తక్కువ గల పిల్లలు వంటి వివరాలు, వారికి అందిస్తున్న సపోర్ట్, తీసుకోవాల్సిన చర్యలు, ప్రోగ్రెస్ తదితరాలు చేపట్టాలని, నిర్దేశిత ప్రొఫార్మాలో సిడిపిఓ, సూపర్వైజర్లు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి అర్చన, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు






పెద్దపల్లి బ్యూరో(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తు బతుకమ్మ వేడుకలు రంగరంగులుగా జరిగాయి. చిన్నారులు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ, ఆటలతో, నృత్యాలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజనీ దేవి దంపతులు హాజరై విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. "బతుకమ్మ తెలంగాణ ఆత్మ ప్రతీక, ప్రకృతి సోయగాల ప్రతిబింబం. చిన్నారులు పండుగల సారాన్ని అర్థం చేసుకోవడం, సంప్రదాయాలను నేర్చుకోవడం ఎంతో అవసరం. ఆటల రూపంలో విలువలు, సాంప్రదాయాలు నేర్పడం మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడుతూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. పూల సోయగాలతో కళకళలాడిన పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ "ప్రతి పండుగను పిల్లలతో కలిసి సాంప్రదాయబద్ధంగా జరపడం గాయత్రి విద్యానికేతన్ ప్రత్యేకత" అని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో పండగల పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం

**- విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన**




మంథని (ఆకాంక్ష) : మంథని మండలంలో వానాకాలం సాగులో భాగంగా "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమం కింద రైతులకు అందజేసిన వరి, పెసర విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలను శుక్రవారం అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు నాణ్యమైన వరి, పెసర విత్తనాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంథని మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్‌కు చెందిన శాస్త్రవేత్త డా. యం. రాజేందర్ ప్రసాద్, వ్యవసాయ సహాయ సంచారకురాలు శ్రీమతి అంజని, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి నవ్య, విస్తరణ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా డా. రాజేందర్ ప్రసాద్ రైతులకు విత్తనోత్పత్తి పద్ధతులు, మెళకువలు, జాగ్రత్తలు వివరించారు. నాణ్యమైన విత్తనం ఉత్పత్తి చేయడం వల్ల వచ్చే లాభాలు, భవిష్యత్తులో ఇతర రైతులకు అందే ప్రయోజనాలను ఆయన తెలియజేశారు. ఈ సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని చురుకైన చర్చలు జరిపారు. రైతులు తమ అనుభవాలను పంచుకోగా, శాస్త్రవేత్తలు సాంకేతిక సలహాలు అందించారు.

### మంగపేట మండల ఇంచార్జ్ నూతన ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరించిన పొద్దిళ్ళ శ్రీనివాస్ గారిని శాలువా తో సత్కారించిన..

# మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి





ములుగు జిల్లా,మంగపేట ,సెప్టెంబర్ 19(ఆకాంక్ష న్యూస్):.శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా గారి సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండలం లోని గతం లో ఎంపీడీఓ గా పనిచేసిన బద్రు నాయక్ గారు పదోన్నతితో బదిలీ అవ్వగా నిన్నటి రోజున ఇంచార్జ్ ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో పోద్దిల్లా శ్రీనివాస్ గారి కి శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో... జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం,మండల సీనియర్ నాయకులు.. బసరికాని హరికృష్ణ, ఎడ్ల నరేష్, పల్లె శోభన్, ఏంపల్లి విరస్వామి,మద్దెల ప్రవీణ్, మెడిద నతీష్, కస్పా ముకుందాం, బూర్గల నతీష్, మూగల చంటి,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించిన తీన్మార్ మల్లన్న






వరంగల్ /భద్రకాళి దేవస్థానం,సెప్టెంబర్ 19(ఆకాంక్ష న్యూస్) : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం శ్రీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ తీన్మార్ మల్లన్నకు ఆలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు.శ్రీ భద్రకాళీ దేవీశరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయవలసినదిగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని హైదరాబాదు తమ నివాసంలో దేవాలయ చైర్మన్ డాఎం ది. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీ మూగ శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు దేవాలయ సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్, శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్.

# హైదరాబాద్‌కు గోదావరి నీరు..

### రూ.2,085 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న రాంకీ..!!



హైదరాబాద్,సెప్టెంబర్ 19(ఆకాంక్ష న్యూస్): దేశంలో ప్రముఖ ఇన్‌ఫ్రా సంస్థలలో ఒకటైన రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) నుండి రూ.2,085 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది.ఈ ఒప్పందం గోదావరి తాగునీటి సరఫరా పథకం – ఫేజ్ సంబంధించినది. ఇందులో భాగంగా మూసీ నది పునరుజ్జీవనానికి సహాయపడటానికి ఉస్మాన్సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను గోదావరి నీటితో నింపనున్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద రాంకీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ అయిన మల్లన్నసాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒప్పందంలో భాగంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెండేళ్లలో నిర్మాణాన్ని చేపడుతుంది. పూర్తయిన తరువాత 10 సంవత్సరాల పాటు నిర్వహణను చూసుకుంటుంది. "ఈ ప్రాజెక్ట్ పెరుగుతున్న తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా స్థిరమైన నీటి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది" అని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజా పేర్కొన్నారు.

# మావోయిస్టుల కీలక ప్రకటన

హన్మకొండ ,సెప్టెంబర్ 19 (ఆకాంక్ష న్యూస్): "ఆయుధాలు వదిలిపెడుతామంటూ మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ చేసిన ప్రకటనతో మాకు సంబంధం లేదు. పార్టీలో ఎలాంటి చర్చలు లేకుండా సాయుధ పోరాట విరమణ ప్రకటన చేయడం తీవ్రమైన నేరం. అభయ్ పేరుతో వెలువడిన లేఖతో మాకు సంబంధం లేదు. అలా చేసే వారు ఒకసారి పార్టీలో ముందు అనుమతి తీసుకుంటే బాగుండేది. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేసి శాంతియుత చర్చలు ప్రారంభించాలి. కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులు అనారోగ్య కారణాలతో లొంగిపోతున్నారు. శాంతి చర్చల పేరిట అభిప్రాయాలు తెలపాలని ఈ–మెయిల్ కూడా ఇవ్వడం అర్ధరహితం.

### ప్రాథమిక పాఠశాలకు

# టివి బహూకరణ చేసిన వ్యాపారవేత్త




జనగామ జిల్లా / పాలకుర్తి సెప్టెంబర్ ,19(ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి పట్టణ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి అఖండ జ్యోతి వ్యవస్థాపకులు శ్రీ తాళ్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ గారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సుమారు 15,000? విలువ గల 43" నీ మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ కి అందించడం జరిగింది. పాఠశాల అభివృద్ధిని చూసి, తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధిలో తాను కూడా పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో పాఠశాలకు భవిష్యత్తులో అవసరమైనటువంటి వస్తువులను అందించ గలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్, విజేందర్, మంజుల, శ్రీలత, ఏఏపిసి చైర్మన్ శ్రీలత, ఎంఆర్సి సిబ్బంది అరుణ, సిఆర్పిలు కిషన్, సరేష్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, చైర్మన్ టీవీని బహుకరించినందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహా స్వామీ దేవస్థాన అభివృద్ధికి ప్రత్యేక నిధులు : మంత్రి సీతక్క



ములుగు జిల్లా/మల్లూరు టెంపుల్ ,సెప్టెంబర్ 19 (ఆకాంక్ష న్యూస్): హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవస్థానం అభివృద్ధి కోసం మంత్రివర్యులు సీతక్క గారు ప్రత్యేకంగా నిధులు కేటాయింపులో కృషి చేసినందుకు ధన్యవాదములు . దేవాలయము నందు వసతి గృహములు మహా కల్యాణ మండపం ,పార్కు ప్లాంటేషన్ ,డబుల్ రోడ్డు ,సెంట్రల్ లైటింగ్ వికలాంగులు మరియు పెద్దవయస్సు గల వాళ్ళు మెట్లు ఎక్కకుండా నేరుగా లిఫ్ట్ ద్వారా స్వామివారి దగ్గరికి వెళ్లే విధంగా మరియు గుడి పరిసర ప్రాంతాలు సుందరీకరణకు ,ప్రత్యేకమైన నూతన మరుగుదొడ్లు, స్నాన ఘట్టాలు ,డ్రెస్సింగ్ రూమ్స్ మహా అన్నదాన బిల్డింగ్,..రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున నిధులతో హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయమును అభివృద్ధి చేయబోతున్న మంత్రి గారికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాము. ఉత్సవ కమిటీ చైర్మెన్ మరియు ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



జనగామ జిల్లా/ పాలకుర్తి సెప్టెంబర్, 19 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి గారిని విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులందరికీ అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాఘవరావు గారు పాఠశాల అభివృద్ధికై తన వంతుగా విద్యార్థులందరికీ టై, బెల్టు, బ్యాడ్జిలను అందిస్తానని హామీ ఇచ్చినారు. మాజీ ఎంపీటీసీ మాటూరి యాకయ్యగారు రెండు తరగతి గదులలో కోతుల బెడద నుండి విద్యార్థులను రక్షించడానికి వెంటిలేటర్లకు తలుపులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిర్త యాకయ్య, ఏఏపీసీ చైర్మన్ శోభ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ పొలాస సోమన్న, మాజీ ఎస్ఎంసి వైస్ చైర్మన్ బాలగాని నాగరాజు, బాలగాని యాకయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, శిల్ప, ఉజ్వలదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ అనంత లక్ష్మీ ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజీ డెవలప్ మెంట్ కమిటీ



హన్మకొండ ,సెప్టెంబర్ 19(ఆకాంక్ష న్యూస్) : హనుమకొండ లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని వారి క్యాంప్ కార్యాలయంలో మేము భేటీ అయ్యాము. ఈ సందర్భంగా వరంగల్ ఆనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజీ అప్‌గ్రేడేషన్, వరంగల్‌లో ఆయుర్వేద పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు స్థాపన, అలాగే వరంగల్ ఆయుర్వేద ఆసుపత్రి అప్‌గ్రేడేషన్ అంశాలపై వినతి పత్రం సమర్పించాము. మా వినతిని శ్రద్ధగా విన్న డాక్టర్ కడియం కావ్య గారు "ఈ అంశంపై నేను తప్పకుండా కృషి చేస్తాను, సంబంధిత అధికారులతో చర్చిస్తాను, మీ అభ్యర్థనకు సానుకూలంగా స్పందిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రాన్ని ఆనంతలక్ష్మి గవర్నమెంట్ ఆయుర్వేద మెడికల్ కాలేజీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు డాక్టర్ సాంబమూర్తి, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు, యునెస్కో యుఎన్ తెలంగాణ స్టేట్ ఛాప్టర్ కోఆర్డినేటర్ ధర్మపురి రాజగోవిందు గారు సమర్పించారు.



# కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

## - వై కుమార్ గౌడ్

జనగాం, రఘునాథపల్లి (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచి పార్టీకి రాజీనామా చేయకుండా అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి. మంత్రిగా, డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి చేసింది ఏమీలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాజీనామా చేసి నీ స్థాయిని కాపాడుకోవాలని అన్నారు. వీరితో ముసిపట్ల విజయ్, దుబ్బాక హరీష్, ముప్పిడి సాంబ, బాల్నే పరశురాములు, ఎడ్ల బాలరాజు, బొంగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# లంబాడిలు వలస వాదులు కాదు మూల వాసులు

జనగాం, రఘునాథపల్లి (ఆకాంక్ష న్యూస్) 19 సెప్టెంబర్ : హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగిన లంబాడీల ఆత్మగౌరవ నిరసన సభకు హాజరైన ఎల్-జేఏసీ జనగామ జిల్లా కన్వీనర్లు బిక్షపతి నాయక్, కొర్ర రాజేందర్ నాయక్ రఘునాథపల్లి మండల నాయకులు సంతోష్ నాయక్, కృష్ణ నాయక్, మల్లేష్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ రద్దు చేయాలి

## - ఎంఆర్‌పిఎస్-టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్



భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి /టేకుమట్,సెప్టెంబర్ 19(ఆకాంక్ష న్యూస్): టేకుమట్ల మండల కేంద్రంలో చలివాగు లోని ఇసుక క్వారీని రద్దు చేసి సహజ వనరులను కాపాడాలని జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ లు కోరారు. ఈ సందర్భంగా వారు చలివాగులోని ఇసుక క్వారీని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా జరుగుతుందని, ఒక ట్రిప్పుకు పర్మిట్ తీసుకుని అనేక ట్రిప్పులు ఇసుక రాత్రి అనక పగలు అనక తరలిస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని,ఇసుకను విచ్చలవిడిగా డంపులు చేస్తూ లారీల ద్వారా పట్టణాలకు తరలిస్తున్నారని అన్నారు.ఈ దందా చేస్తున్న అధికారపార్టీ, మరియు ప్రతిపక్ష పార్టీల నాయకులు మండల ఉన్నత అధికారులపై ఒత్తిడి చేసి పర్మిట్లు ను మరియు పట్టుబడిన వాహనాలను విడిపించుకుంటున్నారని, చిట్యాల మరియు రేగొండ మండలాలకు సంబందించిన ట్రాక్టర్లు అధిక సంఖ్యలో డంపులు చేస్తూ ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారు.కంచె చేను మేస్తే కాపాడేవారు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్లు అధిక వేగంతో, ఇష్టరీతిన నడుపుతుండటం మూలంగా దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ దందా ఈవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో సాగు, తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందని, ఇకనైనా అధికారులు స్పందించి టేకుమట్ల ఇసుక క్వారిని రద్దు చేసి టేకుమట్ల ప్రాంత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మాత్రమే పర్మిట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..

# మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సుంకే ప్రభాకర్ నియామకం





హైదరాబాద్,సెప్టెంబర్19(ఆకాంక్ష న్యూస్): మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సుంకే ప్రభాకర్‌ను నియమించారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ స్వయంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైస ఉపేందర్ మాట్లాడుతూ, మాదిగ సమాజ హక్కుల సాధనలో ప్రభాకర్ అంకితభావం, కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజ బలోపేతం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలను అప్పగించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమితి సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లో విస్తరించి, సమాజ అభివృద్ధికి ప్రభాకర్ కీలకంగా మారుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సమితి కార్యకలాపాలనుమరింత బలపరచడమే ఈ నియామక ప్రధాన ఉద్దేశమని ఉపేందర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సుంకే ప్రభాకర్ మాట్లాడుతూ, సమాజం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, సమితి సిద్ధాంతాలు, లక్ష్యాలను గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించి, మాదిగ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకాన్ని మరింత బాధ్యతగా భావించి, సమాజ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు,ప్రధాన కార్యదర్శి దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు





సంగెం సెప్టెంబరు19 (ఆకాంక్ష న్యూస్) : మండలంలోని కుంట పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు చేరిన వారికి కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన బిజెపి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆహ్వానించడం జరిగింది. బిజెపిలో చేరిన వారు సంగే సూరయ్య ,వార్డ్ మెంబర్ కీసరి పైడి , శ్రావణ్ , రాజు, యూత్ నాయకుడు పాశం నాగరాజు , కుమార్, అరుణ్ సుధాకర్ నాగరాజు అనిల్ మొగిలి నాగరాజు రాజ్ కుమార్ సాంబయ్య లింగమూర్తి రాజు ప్రశాంత్ అనిల్ రాజు యోగి బిక్షపతి సుమారుగా కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ నుండి 50మంది కార్యకర్తలు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు డి చంద్రమౌళి,మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి , మాజీ సర్పంచ్ వాసం సురేష్ , గొర్ల కాపర్ల సంఘం కన్వీనర్ జక్క చేరాలు యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల శ్యామ్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి మండల కార్యదర్శి సతీష్ , నాళం చంద్రశేఖర్ గౌడ్, మాజీ మండల కోశాధికారి కరుణాకర్ ,పోలింగ్ బూత్ అధ్యక్షులు దాసరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెం గ్రామంలో నీరు సురక్షితమే




గుంటూరు, సెప్టెంబర్ 19 : తురకపాలెం నీటి పథకాలు నుండి సరఫరా చేస్తున్న తాగు నీరు, బోరు బావులు సురక్షితమే అని లాబ్ పరీక్షలలో తేలిందని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తురకపాలెంలో ఆరు బోరు బావులు, 90 వేలు లీటర్లు, 40 వేలు లీటర్లు సామర్థ్యం గల రెండు తాగు నీటి పథకాలు ఉన్నాయన్నారు. 4.95 కిలో మీటర్ల మేర పైప్ లైన్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో 10 చేతి పంపులు పనిచేస్తున్నాయని అన్నారు. వీటి నుండి 16 నమూనాలు సేకరించి వాటర్ టెస్టింగ్ లాబ్ కు రసాయన, బాక్టీరియా సంబంధిత విశ్లేషణకు పంపించామని తెలిపారు. లాబ్ నివేదికలు ప్రకారం అన్ని అంశాలు నిర్ణీత పరిమితిలోనే ఉన్నాయని, కోలి ఫామ్ బాక్టీరియా, ఇ – కోలి వంటి అంశాలు లేవని తేలిందని ఆయన వివరించారు.



డివి నాగేశ్వరరావు చైర్మన్ కం డిస్ట్రిక్ట్ జడ్జ్ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ హైదరాబాద్ గారికి మరియు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు నవరాత్రుల ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యనిర్వాహణాధికారి రామాల సునీత.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు 9 నెలలు జైలు శిక్ష

జనగాం, రఘునాథపల్లి (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 19 : రఘునాథపల్లి మండల కేంద్రంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన పనికెరా సంపత్ తండ్రి పేరు కొమురయ్య 2015లో ఇచ్చిన దరఖాస్తు ప్రకారం ఫిర్యాది తల్లిదండ్రులు అయిన పనికెరా కొమురయ్య పనికెరా లచ్చుమ్మ ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై నర్మెట్టకు వెళ్లి తిరిగి కంచనపల్లి గ్రామానికి వస్తుండగా బానాజీపేట శివారులో ఉన్న శాంతిగిరి వద్దకు చేరుకునేసరికి ఫిర్యాది తల్లిదండ్రులు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ కు ఆటో ట్రాలీ డ్రైవర్ చిప్పలపల్లి సుభాష్ తండ్రి పేరు కొండయ్య గ్రామం చైతన్యపురి హైదరాబాద్ అను వ్యక్తి ఢీ కొనగా ఫిర్యాది తండ్రి బలమైన గాయాలతో మరణించాడు, తల్లికి బలమైన గాయాలు అయ్యి జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని దరఖాస్తు ఇవ్వగా అప్పటి రఘునాథపల్లి ఎస్ ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం కోర్టులో చార్జిషిట్ ఫైల్ చేసినాడు. ప్రస్తుత రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ మరియు కోర్టు కానిస్టేబుల్ బొట్టు వెంకటేష్, ప్రాసెస్ కానిస్టేబుల్ సాయికృష్ణలు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టగా ఫిర్యాది తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం కిరణ్ కుమార్ బలంగా కేసును వాదించడంతో జనగామ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. శశి నిందితునికి 9 నెలల జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధించడం జరిగింది.



# తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

## మాకు న్యాయం చేయండి: వీ ఆర్ ఏ లను ఆడుకోండి

పెనుగొండ, సెప్టెంబర్ 19 : వి ఆర్ ఎ ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధ్యక్షులు బుంగ గణేశ్వరరావు పెనుగొండ మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షులు వి. పాపారావు అధ్యక్షతన రెండవ రోజు నిరసన కార్యక్రమం. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ వీ ఆర్ ఏ ల సమస్యలపై పెనుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద రెండవ రోజుధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వీఆర్ఏల డిమాండ్లను వారు ప్రభుత్వానికి తెలియజేస్తూ మాకు న్యాయం చేయండి వీఆర్ఏల జీవితాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారుగ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్లు వీఆర్ఏ పేస్కేల్ అమలు చేయాలి అర్హతను బట్టి వి.ఆర్.ఒ, అటెండర్స్, వాచమెన్ నైట్ వాచ్మెన్, డ్రైవర్ పోస్టులను మా వీఆర్ఏ లతో భర్తీ చేయాలి.నామినీ వి ఆర్ ఏ లను రెగ్యులర్ చేయాలి డిమాండ్ చేశారు. కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శిబి.దుర్గా ప్రసాద్ మరియు మండలంలోని వీఆర్ఏలు అందరు పాల్గొన్నారు.

# భూములపై నివేదిక సమర్పించాలి

గుంటూరు, సెప్టెంబర్ 19 : భూములపై ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో భూములపై పూర్తి వివరాలుతో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులకు, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని అందుకుగాను ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూములు, ఆక్రమణలకు గురైన భూములు, అభ్యంతరాలు కలిగిన భూములు తదితర భూములపై నివేదిక అందజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. టిడ్కో నిర్మిస్తున్న గృహాలు, టిడ్కోకు ఇంకా అవసరం మేరకు కేటాయింపుకు, సి.ఆర్.డి.ఏ కు ప్రతిపాదిత రైల్వే లైన్ వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. మంగళగిరి రహదారి భూముల వివరాలను కూడా పొందుపరచాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి,జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకర శాస్త్రి, మంగళగిరి నగరపాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## అరటి తొక్కను పారేస్తున్నారా? ఈ అద్భుత ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు!

పేదవాడి అమృతంగా అరటిపండును చెబుతారు. తక్కువ ధరలో అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండే అరటిపండు మన ఆరోగ్యానికి చేసే మేలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే సాఫధారణంగా మనం అరటికాయను తినేసి దాని తొక్కను పడేస్తుంటాం. దాదాపు అందరూ చేసే పనే ఇది. కానీ, మీరు పనికిరానిదిగా భావించి పారేస్తున్న ఆ తొక్కలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు, సౌందర్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా? ఆయుర్వేదం నుంచి ఆధునిక శాస్త్రవేత్తల వరకు అరటి తొక్కలోని ఔషధ గుణాలను గుర్తించారు. పోషకాల గని అరటి తొక్క అరటి తొక్క ఒక పోషకాల గని. ఇందులో ఫైబర్, పొటాషియం, విటమిన్ %దీ%6, విటమిన్ %జ%, మెగ్నీషియం, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి మన శరీరాన్ని ఒక కవచంలా కాపాడతాయి. జీర్ణవ్యవస్థను పటిష్టం చేయడం నుంచి రక్తపోటుని అదుపులో ఉంచడం, రోగనిరోధక శక్తిని పెంచడం దాకా అరటి తొక్క కీలక పాత్ర పోషిస్తుంది.

ఆరోగ్యానికి అండగా గుండెకు రక్షణ: అరటి తొక్కలో ఉండే కరిగే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) లెవల్స్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. మీ గుండె పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే అరటి తొక్కను మీ ఆహారంలో చేర్చుకోవడం గురించి ఆలోచించవచ్చు. షుగర్ పేషెంట్లకు వరం: అరటి తొక్కలోని ఫైబర్, రక్తంలోకి చక్కెర శోషణ ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ సడెన్ గా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది షుగర్ పేషెంట్లకు చాలా ప్రయోజనకరం. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి అరటి తొక్క మేలు చేస్తుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగిస్తుంది. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది, జీవక్రియ రేటును పెంచి, శరీరంలో కొవ్వు కరిగే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

అందాన్ని ఇనుమడింపజేస్తుంది కేవలం ఆరోగ్యానికే కాదు మీ అందాన్ని రెట్టింపు చేయడంలో కూడా అరటి తొక్క ముందుంటుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మానికి, జుట్టుకు అద్భుతంగా పనిచేస్తాయి. అరటి తొక్క లోపలి భాగాన్ని ముఖంపై సున్నితంగా రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, నల్లటి వలయాలు తగ్గుముఖం పడతాయి. తొక్కను మెత్తగా పేస్ట్ చేసి జుట్టుకు పట్టిస్తే చుండ్రు సమస్య దూరమై, జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఎలా తినాలి? అయితే అరటి తొక్కను నేరుగా తినకూడదు. దానిపై పురుగుమందుల అవశేషాలు, మైనపు పూతలు ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఉపయోగించే ముందు తొక్కను గోరువెచ్చని ఉప్పు నీటిలో శుభ్రంగా కడగాలి. తర్వాత కొన్ని నిమిషాల పాటు ఉడికించడం లేదా ఆవిరిపై ఉంచడం వల్ల అది మెత్తబడి, చేదుదనం తగ్గుతుంది. ఈ ఉడికించిన తొక్కను మీరు స్మూతీలలో, కూరలలో, చట్నీలలో లేదా టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.




## నవరాత్రి స్పెషల్..10 నిమిషాల్లో అమ్మవారికి ప్రీతికరమైన బాదం మఖానా ఖీర్..

ఈ ఏడాది అక్టోబర్ 2న దసరా పండుగను సెలబ్రేట్ చేసుకుంటారు. దసరా పండుగలో మొదటి తొమ్మిది రోజులను నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను (శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి) అలంకరించి పూజిస్తారు. ఈ ఏడాది దేవీ శరన్నవరాత్రులు ఎంతో శుభప్రదమైన రోజుల్లో ప్రారంభం కానున్నాయి. శరన్నవరాత్రులు 22 సెప్టెంబర్ 2025, సోమవారం నుంచి ప్రారంభమై.. 30 సెప్టెంబర్ 2025, మంగళవారం వరకు జరుగుతాయి. శరన్నవరాత్రి ఉత్సవాల శోభ దేశమంతటా వెల్లివిరుస్తోంది. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను నవ రూపాల్లో ఆరాధిస్తూ, ప్రతి ఇల్లూ భక్తిశ్రద్ధలతో నిండిపోతుంది. ఈ పవిత్రమైన రోజుల్లో ఉపవాస దీక్ష చేపట్టడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. అయితే ఉపవాసం అంటే కేవలం ఆహారం మానెయ్యడమే కాదు, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి, వాటిని ప్రసాదంగా స్వీకరించడం కూడా అందులో భాగమే. ఉపవాస సమయంలో ఏం తినాలి, అమ్మవారికి తేలికగా ఏం నైవేద్యం పెట్టాలి అని ఆలోచిస్తున్నారా? అయితే బాదం మఖానా ఖీర్ చేయండి. ఇది కేవలం 10-15 నిమిషాల్లో సిద్ధమైపోతుంది. ఇది దుర్గాదేవికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలలో ఒకటిగా భావిస్తారు. ఈ ఖీర్ రుచికి అమోఘంగా ఉండటమే కాకుండా, ఉపవాస సమయంలో శరీరానికి కావలసిన శక్తిని కూడా అందిస్తుంది. బాదం మఖానా ఖీర్ ఎలా చేసుకోవాలో ఇక్కడ చూడండి.



కావాల్సిన పదార్థాలు -పాలు (చిక్కటివి) - అర లీటరు -తామర గింజలు (మఖానా) - ఒక కప్పు -బాదం పప్పులు - 15-20 -నెయ్యి - ఒక టేబుల్ స్పూన్ -పంచదార - మీ రుచికి సరిపడా - కుంకుమ పువ్వు - చిటికెడు -యాలకుల పొడి - అర టీస్పూన్.

తయారీ విధానం -ముందుగా మందపాటి అడుగున్న బాండీలిలో నెయ్యి వేసి వేడిచేయాలి. నెయ్యి కరిగాక మఖానా, బాదం పప్పులు వేసి అవి బంగారు వర్ణంలోకి మారి, కమ్మటి వాసన వచ్చేవరకు సన్నని మంటపై వేయించుకోవాలి. వాటిని ఒక ప్లేట్‌లోకి తీసుకుని చల్లారనివ్వాలి. -ఇప్పుడు అదే బాండీలిలో పాలు పోసి అందులో కుంకుమపువ్వు రేకులు వేసి మరిగించాలి. పాలు ఒక పొంగు వచ్చాక, మంట తగ్గించి, అడుగంటకుండా గరిటెతో కలుపుతూ ఉండాలి. పాలు కొద్దిగా చిక్కబడుతున్నప్పుడు, అందులో పంచదార వేసి పూర్తిగా కరిగే వరకు కలపాలి. తర్వాత వేయించి పెట్టుకున్న మఖానా, బాదం పలుకులను పాలలో వేయాలి. మఖానా మెత్తబడి, పాలు మరింత చిక్కగా అయ్యేంత వరకు సుమారు 5-7 నిమిషాలు ఉడికించాలి. చివరగా యాలకుల పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే నోరూరించే వేడివేడి బాదం మఖానా ఖీర్ రెడీ.దీనిపై సన్నగా తరిగినబాదం,పిస్తా పలుకులతో అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించండి. -ఈ ఖీర్ ను వేడిగా లేదా చల్లగా ఎలా తీసుకున్నా అద్భుతంగా ఉంటుంది.

## నోరూరించే వైట్ మటన్ కుర్మా.. పూరీ,చపాతీలోకి అబ్బో కేక అంతే..



వీకెండ్ వస్తే చాలు చాలా ఇళ్లలో మటన్ ఘుమఘుమలు మొదలవుతాయి. అయితే ఎప్పుడూ చేసుకునే రొటీన్ మటన్ కూరతో విసుగొచ్చిందా? ఈసారి మీ రుచిని ఒక మెట్టు పైకి తీసుకెళ్లే సరికొత్త వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటున్నారా? అయితే రెస్టారెంట్ స్టైల్ లో ఉండే వైట్ మటన్ కుర్మా ఓ సారి ట్రై చేసి చూడండి. మసాలాలు, జీడిపప్పు, బాదంల క్రీమీ టెక్స్చర్ తో, మృదువుగా ఉడికిన మటన్ ముక్కలతో ఈ కుర్మా రుచి అమోఘం. దీని తయారీ కూడా చాలా సులభం. వేడివేడి నాన్ లు, చపాతీలు, పుల్కాలు,పూరీ, బిర్యానీతో దీనిని తింటుంటే ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. రెస్టారెంట్ స్టైల్ లో వైట్ మటన్ కుర్మా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

**కావలసిన పదార్థాలు మటన్ ఉడికించడానికి: -మటన్:** అర కిలో -అనాసపువ్వు: 1 -దాల్చిన చెక్క: 1 అంగుళం ముక్క -జాపత్రి: కొద్దిగా -పచ్చిమిర్చి: 1 -అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టేబుల్ స్పూన్ -నీరు: తగినంత మసాలా పేస్ట్ కోసం: -నూనె: 3 టేబుల్ స్పూన్లు -ఉల్లిపాయలు: 2 -జీడిపప్పు: 20 -బాదం: 10 -ధనియాల పొడి: పావు టేబుల్ స్పూన్ -పచ్చిమిర్చి: 2 -పాలు: 100 మి.లీ -గట్టి పెరుగు: 2 టేబుల్ స్పూన్లు కుర్మా తయారీకి: -: 3 టేబుల్ స్పూన్లు -బిర్యానీ ఆకులు: 2 -దాల్చిన చెక్క: 2 చిన్న ముక్కలు -లవంగాలు: 5 -కసూరి మేతి: కొద్దిగా -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -గట్టి పెరుగు: 100 మి.లీ -పాలు: 100 మి.లీ -మిరియాల పొడి: అర టేబుల్ స్పూన్ -నిమ్మరసం: సగం చెక్క -ఉప్పు: రుచికి సరిపడా -కొత్తిమీర, పుదీనా: కొద్దిగా (సన్నగా తరిగినవి).

తయారీ విధానం -ముందుగా శుభ్రం చేసుకున్న మటన్ ను ప్రెషర్ కుక్కర్ లో వేయండి. అందులోనే అనాసపువ్వు, దాల్చిన చెక్క, జాపత్రి, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ముక్కలు మునిగే వరకు నీరు పోసి 8-10 విజిల్స్ వచ్చేదాకా ఉడికించి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు మసాలా పేస్ట్ కోసం బాండీలో నూనె వేడి చేసి ఉల్లిపాయ ముక్కలు వేసి అవి బంగారు రంగులోకి మారే వరకు వేయించి, చల్లారనివ్వండి.- చల్లారిన ఉల్లిపాయలను మిక్సీ జార్ లో వేసి, జీడిపప్పు, బాదం, ధనియాల పొడి, పచ్చిమిర్చి, పాలు, పెరుగు వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు కుర్మా కోసం మరో మందపాటి గిన్నెలో నూనె వేడి చేసి బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క, లవంగాలు వేసి చిటపటలాడనివ్వండి. కసూరి మేతిని కూడా నలిపి వేసి వేయించండి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించి 100 మి.లీ పెరుగు వేసి నూనె పైకి తేలేదాకా కలపండి. -ఇప్పుడు ఉడికించిన మటన్ ను నీళ్లతో సహా అందులో వేసి గ్రైండ్ చేసుకున్న మసాలా పేస్ట్, మిగిలిన పాలు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. -గిన్నెపై మూత పెట్టి సన్నని మంట మీద 15-20 నిమిషాలు లేదా గ్రేవీ చిక్కబడి నూనె పైకి తేలే వరకు ఉడికించండి. -చివరగా మిరియాల పొడి, తరిగిన కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే నోరూరించే క్రీమీ వైట్ మటన్ కుర్మా రెడీ.

## ఉడుపి హోటల్ స్పెషల్..కమ్మనైన,కారమైన తన్నీ చట్నీ.. ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే



రోజూ ఉదయాన్నే చేసే ఇడ్లీకి ఎప్పుడూ ఒకేరకమైన కొబ్బరి చట్నీ చేసి విసుగు చెందారా? మీ కుటుంబ సభ్యులు కూడా కొత్త రుచి కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈసారి మీ వంటగదిలో ఓ చిన్న మ్యాజిక్ చేసి, కర్ణాటకలోని ప్రసిద్ధ ఉడుపి హోటళ్లలో వడ్డించే అసలైన తన్నీ చట్నీని ప్రయత్నించండి. దీనిని నీరు చట్నీ అని మనం పిలుస్తుంటాం.

తన్నీ అంటే నీళ్లు. పేరుకు తగ్గట్టే ఈ చట్నీ కాస్త పల్చగా, కమ్మటి కొబ్బరి రుచితో, పచ్చిమిర్చి ఘాటుతో, నోరూరించే తాళింపు సువాసనతో అద్భుతంగా ఉంటుంది. ఈ చట్నీ ఒక్కసారి రుచి చూశారంటే మామూలుగా తినే ఇడ్లీల కన్నా కచ్చితంగా రెండు ఎక్కువ తింటారు. అంతటి రుచి దీని సొంతం. ఆ ఘుమఘుమలాడే చట్నీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు నూనె - 1 టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి - 6 (మీ కారానికి తగినట్టు) కరివేపాకు - ఒక రెమ్మ జీడిపప్పు - 2 టేబుల్ స్పూన్లు వేరుశనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు పచ్చి కొబ్బరి తురుము - అర కప్పు అల్లం - అర అంగుళం ముక్క చింతపండు - చిన్న నిమ్మకాయంత ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - కొద్దిగా నీరు - అవసరమైనంత తాళింపు కోసం: కొబ్బరి నూనె - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు - 1 టీస్పూన్ మినపప్పు - 1 టీస్పూన్ జీలకర్ర - పావు టీస్పూన్ కరివేపాకు - ఒక రెమ్మ ఎండు మిర్చి - 1.


తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి నూనె వేసి వేడి చేయండి. నూనె వేడెక్కాక పచ్చిమిర్చి, కరివేపాకు వేసి చిటపటలాడే వరకు వేయించాలి.-ఇప్పుడు అందులోనే జీడిపప్పు, వేరుశనగపప్పు వేసి మంచి సువాసన వస్తూ దోరగా బంగారు రంగులోకి మారే వరకు వేయించి, స్టవ్ ఆపి చల్లారనివ్వాలి. - చల్లారిన ఈ మిశ్రమాన్ని ఒక మిక్సీ జార్ లోకి తీసుకోండి. దానికి పచ్చి కొబ్బరి తురుము, అల్లం ముక్క, చింతపండు, రుచికి సరిపడా ఉప్పు, తాజా కొత్తిమీర జోడించండి. కొద్దిగా నీళ్లు పోసి మెత్తని ముద్దలా రుబ్బుకోవాలి. -ఇప్పుడు ఈ రుబ్బిన చట్నీని ఒక గిన్నెలోకి మార్చి సుమారు ఒక కప్పు నీళ్లు పోసి బాగా కలపాలి. ఈ చట్నీ ప్రత్యేకతే దాని పల్చటిదనం, కాబట్టి జారుగా ఉండేలా చూసుకోండి.

-చివరిగా తాళింపు కోసం చిన్న పాన్ లో కొబ్బరి నూనె వేడి చేసి ఆవాలు, మినపప్పు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. ఆ తర్వాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి, ఈ ఘుమఘుమలాడే తాళింపును చట్నీపై వేసి కలపండి. అంతే కమ్మనైన, కారమైన ఉడుపి హోటల్ స్టైల్ తన్నీ చట్నీ రెడీ.

# సినిమా న్యూస్



# బాబోయ్ సైడ్ అందాలతోనే సెగలు పుట్టిస్తున్న నభా నటేష్!



ప్రస్తుత కాలంలో హీరోయిన్లు మరింత గ్లామర్ గా కనిపించడానికి పాత లుక్ లో కూడా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. మరి కొంతమంది ఆల్రెడీ డిజైన్ చేసి.. కొంతమంది హీరోయిన్స్ ధరించిన దుస్తులను మళ్లీ రీ క్రియేట్ చేయించి ధరిస్తున్న విషయం తెలిసిందే.. ఇక నిన్నటికి నిన్న 1990లో డిజైన్ చేసిన ఒక డ్రెస్ ను అలియా భట్ ధరించి ఒక సినిమా ప్రీమియర్ షోలో సందడి చేయగా.. ఇప్పుడు నభా నటేష్ కూడా తాజాగా ఒక అందమైన డ్రెస్ ను మరింత మోడ్రన్ గా డిజైన్ చేయించి.. ధరించింది. ఆ ఫోటోలను ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి తన అందంతో అందరిని ఆశ్చర్యపరిచింది. వైట్ కలర్ సింగిల్ షోల్డర్ మినీ మాక్స్ డ్రెస్ ను ధరించిన ఈమె...ఇందులో ఎద అందాలను హైలైట్ చేస్తూ.. థైస్ అందాలతో కుర్రాళ్లను రెచ్చగొట్టేలా కనిపిస్తోంది. తాజాగా నభా నటేష్ ధరించిన ఈ అవుట్ ఫిట్ ఫ్యాషన్ ప్రియులను మరింతగా ఆకట్టుకుంటున్నట్లు చెప్పవచ్చు. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా ఈ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను సైతం ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం నభా నటేష్ తాజాగా నిఖిల్ హీరోగా వస్తున్న 'స్వయంభూ' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకవైపు ఆ సినిమా షూటింగ్లో బిజీగా ఉండగానే మరొకవైపు ఇలా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. భరత్ కృష్ణమాచార్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నభా నటేష్ తో పాటు సంయుక్త మీనన్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. భువన సాగర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి రవి బసూర్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా యాక్సిడెంట్ తర్వాత నటిస్తున్న సినిమా కావడంతో అభిమానులలో కూడా అంచనాలు పెరిగిపోయాయి. నభా నటేష్ విషయానికి వస్తే.. మోడల్ గా కెరియర్ మొదలు పెట్టిన ఈమె.. మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ లో డిగ్రీ పూర్తి చేసింది. కన్నడ ఇండస్ట్రీ తోనే తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈమె.. 2015లో తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమయింది. ఇక అప్పటి నుంచి చాలా సెలెక్టెడ్ గా పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది నభా నటేష్.తెలుగులో 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించిన ఈమె.. రవిబాబు అదుగో సినిమాలో రాజీ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. అలాగే 2019లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్ ' తో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. రామ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించారు. అంతేకాదు అప్పటివరకు వరుస ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న పూరీ జగన్నాథ్ కి కూడా ఈ సినిమా మంచి విజయం అందించింది. అయితే ఆ తర్వాత ఈ సినిమా సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చినా.. అది పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇప్పుడు మళ్లీ సినిమాలలో యాక్టివ్ అయ్యే ప్రయత్నం చేస్తోంది.

# నీ సొగసు చూడతరమా..!



'ఏమ్ పిల్లో ఏమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణిత సుభాష్. ఈ కన్నడ ముద్దుగుమ్మ తెలుగులో చాలా సినిమాలు చేసింది. పలువురు స్టార్ హీరోలతో కలిసి సినిమాలు చేసింది. కానీ లక్ కలిసి రాక పోవడంతో ఈ అమ్మడికి స్టార్డం దక్కలేదు. పవన్ కళ్యాణ్తో అత్తారింటికి దారేది చిత్రంలో నటించిన ప్రణీత,ఎన్టీఆర్ సినిమా రభసలోనూ నటించిన విషయం తెల్సిందే. కానీ లక్ కలిసి రాకపోవడంతో ముద్దుగుమ్మకు లక్ కలిసి రాలేదు. హీరోయిన్గా పెద్ద సినిమాల్లో నటించ లేదు. కానీ వరుస సినిమాల్లో నటించింది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు తెలుగులోనే కాకుండా కన్నడం, తమిళ చిత్రాల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్గా ప్రణిత మళ్లీ బిజీ కావడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. అందుకోసం సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తోందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇద్దరు పిల్లలకు తల్లి అయినప్పటికీ ఇప్పటికీ ప్రణిత ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కొత్తలో ఎలా ఉందో అలాగే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్తో ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తున్న హీరోయిన్గానూ గుర్తింపు దక్కించుకుంది. ప్రణిత యొక్క రూపం ఇప్పటికీ యంగ్ హీరోయిన్స్కి పోటీ అన్నట్లుగా ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు అవుతున్నప్పటికీ ఈమెకు ఇప్పటికి మంచి గుర్తింపు ఉంది అనడంలో సందేహం లేదు. ఇప్పుడు ఈమె ఓకే చెప్పాలే కానీ వరుసగా ఆఫర్లు వచ్చి పడుతాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూనే నటిగానూ సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉంది. ప్రణిత యొక్క అందమైన రూపం కారణంగా ముందు ముందు మళ్లీ ఈమె బిజీ కావడం ఖాయం అనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమె గురించి మళ్లీ చర్చించుకునేలా చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఔట్ ఫిట్ కారణంగా ప్రణిత ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలు ఏమీ చేయడం లేదు. అయినా కూడా ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ కావడంతో పాటు, వార్తల్లో ఉండటం మనం చూస్తూ ఉన్నాం.

# ఎయిర్పోర్ట్కి పూజా హెగ్డే పడవ ప్రయాణం




ప్రభాస్తో కలిసి నటించిన 'రాధేశ్యామ్' సినిమా తర్వాత పూజా హెగ్డే టాలీవుడ్లో ఎక్కువగా కనిపించలేదు. ఒకటి రెండు సినిమాలు చేసినా అవి గెస్ట్ రోల్, ఐటెం సాంగ్ కావడంతో టాలీవుడ్ ప్రేక్షకులు ఈ అమ్మడిని మెల్ల మెల్లగా మరిచి పోతున్నారు. అయితే లక్కీగా ఈ అమ్మడికి ఇతర భాషల్లో ఆఫర్లు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో తమిళ్, తెలుగులో వరుస సినిమాలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న విషయం తెల్సిందే. పూజా హెగ్డే సినిమాలు చేసినా చేయకున్నా, సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్గా ఉంటుంది. ఇన్స్టాగ్రామ్లో తనకు ఉన్న దాదాపు 28 మిలియన్ల ఫాలోవర్స్ కోసం రెగ్యులర్గా ఏదో ఒక పోస్ట్ను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా చెన్నైలో ఉన్న వర్షాల కారణంగా రోడ్ల పరిస్థితిని పూజా హెగ్డే ఒక వీడియో రూపంలో తన ఫాలోవర్స్ కి చూపించింది. ఆ వీడియోలో పూజా హెగ్డే కారులో ప్రయాణిస్తూ ఉంది. కారు వెనుక సీటులో కూర్చుని విండో నుంచి పూజా వీడియో రికార్డ్ చేసింది. వీడియో రోడ్డు పై పెద్ద ఎత్తున నీరు చేరింది. రోడ్డు పై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. భారీ వరద కారణంగా చాలా మంది వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఆ వరదలో కార్లు, బైక్లపై ప్రయాణం కంటే చిన్నపాటి బోట్ లో ప్రయాణం చేయడం ఉత్తమం అనిపించేలా ఉంది. అందుకే ఈ వీడియోపై పూజా హెగ్డే.. ఎయిర్ పోర్ట్కి చిన్నపాటి బోట్ రైడ్ అంటూ కామెంట్ పెట్టింది. అంతే కాకుండా ఈమధ్య కాలంలో విమానాశ్రయంలో నాకు ఈ మధ్య ఇలాంటివి చాలానే అవుతున్నాయి అన్నట్లుగా కామెంట్ పెట్టింది. మొత్తానికి ఎయిర్ పోర్ట్కు వెళ్తున్న మార్గంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందిని ఫన్నీగా పూజా హెగ్డే ఇలా వీడియో రూపంలో తన అభిమానులతో షేర్ చేసుకుంది. పూజా హెగ్డే సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు మాత్రమే షేర్ చేస్తుంది అనుకున్న వారికి ఇది సరికొత్తగా అనిపిస్తుంది. ఇలాంటి సోషల్ మెసేజ్లు, విభిన్నమైన పోస్ట్లను పూజా హెగ్డే అప్పుడప్పుడు షేర్ చేస్తూ ఉంటుంది. ఆమె డైలీ లైఫ్ కి సంబంధించిన విషయాలు ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తూ ఉంటాయి. ఈ మధ్య కాలంలో సినిమాలతో కాస్త స్లో అయింది. గతంతో పోల్చితే వరుస సినిమాలు చేయడం లేదు. చేస్తున్న సినిమాలు మీడియం రేంజ్ సినిమాలు కావడం లేదంటే ఎక్కువ ప్రాధాన్యత లేకపోవడం వంటివి జరుగుతుంది. అందుకే పూజా హెగ్డే కెరీర్ మళ్లీ పుంజుకుంటుందో లేదో అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు మాత్రం ఖచ్చితంగా సినిమాల్లో మళ్లీ పూజా హెగ్డే తన అందంతో అదరగొట్టడం ఖాయం అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. 1990లో ముంబైలో జన్మించిన పూజా హెగ్డే ఒకానొక సమయంలో సౌత్ ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో నిలిచింది. కాల క్రమేనా ఈ అమ్మడు ఆఫర్లు రావడమే గొప్ప విషయం అన్నట్లుగా మారింది. ముందు ముందు ఈమె సినిమాలను మరింత తక్కువ పారితోషికంకు చేసినా ఆశ్చర్యం లేదు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com